ప్రజాశక్తి
శనివారం 16 డిసెంబర్ 2023
5
శ్రీ సత్యసాయి

రొద్దం మండలంలో అంగన్‌వాడీ కేంద్రం తాళాన్ని పగులగొడుతున్న సచివాలయ సిబ్బంది

సడలని సంకల్పం..!

- ఉధృతంగా అంగన్‌వాడీల సమ్మె
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 4వ రోజు నిరసన
- పలుచోట్ల భిక్షాటన
- సమ్మెను నీరుగార్చేందుకు ప్రభుత్వం యత్నం
- శుక్రవారం నాడూ కొనసాగిన సమ్మెపై 'సమ్మెట'

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీ వర్కర్సు అండ్ హెల్పర్సు చేపట్టిన సమ్మె ఉధృతమైంది. అధికారుల బెదిరింపులు, అణచివేతలను ఎదిరిస్తూ సడలని సంకల్పంతో ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. అనంతపురం, సత్యసాయి జిల్లాలో పెద్దఎత్తున అంగన్‌వాడీలు కదం తొక్కారు. నల్లవస్త్రాలు ధరించి వీధుల్లోకి వచ్చి నిరసనలు చేపట్టారు. పలు చోట్ల బిక్షాటన చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచే అన్ని మండల కేంద్రాల్లో అంగన్‌వాడీలు నిరసనలు చేపట్టారు. సమ్మెను విఫలం చేయడానికి ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలనూ ముమ్మరం చేసింది. సచివాలయాల్లోని హెల్త్ సెక్రటరీల ద్వారా బలవంతంగా అంగన్‌వాడీ కేంద్రాలను తెరిపించే కుట్రలు చేశారు. దీనిని సిఐటియు నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రతిఘటించడంతో కేంద్రాలను పూర్తి స్థాయిలో అధికారులు ప్రారంభించ లేకపోయారు.

ఓడీస్సీ తహశీల్దార్ కార్యాలయంలో మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

ముందు బాడుగ కట్టండి

అనంతపురం నగరంలోని నిర్మలానంద నగర్‌లో బలవంతంగా అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభించేందుకు వెళ్లిన సిబ్బందికి చేదు అనుభవం ఎదురైంది. సమ్మెలో ఉన్న అంగన్‌వాడీలు కేంద్రానికి తాళం వేశారు. దీన్ని ప్రారంభించేందుకు సచివాలయ సిబ్బంది వెళ్లారు. ఈ సమయంలో ఐదు నెలలుగా బాడుగ చెల్లించలేదు.. ముందుగా బాడుగ కట్టి తాళాలు తెరవాలని భవన యజమాని చెప్పడంతో ఏమి చేయాలో పాలుపోని పరిస్థితుల్లో అధికారులు అక్కడి నుంచి వెనుదిరిగారు.

లబ్ధిదారులకు అవగాహన

లబ్ధిదారులకు అవగాహన కల్పించి మద్దతు కూడగట్టే ప్రయత్నాన్ని అంగన్‌వాడీలు చేపడుతున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే అంగన్‌వాడీలకు ఇంటింటితోనూ పరిచయముంటుంది. వీరు తమ సమ్మెకు మద్దతును కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. గుంతకల్లులో నిరసన చేపట్టిన అంగన్‌వాడీలకు మద్దతుగా లబ్ధిదారులు పాల్గొని సమ్మెకు అండగా నిలిచారు. ప్రభుత్వం తక్షణం వారి సమస్యను పరిష్కరించాలని కోరారు. శనివారం నుంచి అంగన్‌వాడీలు లబ్ధిదారుల వద్దకెళ్లి తమ సమస్యలను తెలియజేసి మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు.

వార్తలు 6లో

హిందూపురంలో యాచకుడితో బిచ్చం తీసుకుని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

జోలెపట్టి..బిచ్చమెత్తి..!

ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేయడంలో భాగంగా వివిధ రూపాల్లో అంగన్‌వాడీలు ఆందోళనలు చేస్తున్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలో నల్లవస్త్రాలు ధరించి చేతిలో బొచ్చెలు పట్టుకుని భిక్షాటన చేశారు. వీరికి సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, సిఐటియు, ఎస్ఎఫ్‌తో పాటు జనసేన నాయకులు మద్దతు తెలిపారు. హిందూపురంలోనూ ఇదే రకంగా నిరసన చేపట్టారు. రోడ్డుపై బిచ్చగాడితో అంగన్‌వాడీలు భిక్ష అడగటం అందరినీ ఆకర్షించింది. అన్ని మండల కేంద్రాల్లోనూ నిరసన ప్రదర్శనలు సాగాయి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకుండా సమ్మెను విఫలం చేయాలనుకున్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలను చేశారు.

సమ్మెపై 'సమ్మెట'

అంగన్‌వాడీల సమ్మెను విచ్ఛిన్నం చేయడంలో భాగంగా ప్రభుత్వ సూచనల మేరకు అధికారులు అన్ని అస్త్రాలను బెదిరిస్తున్నారు. విధులకు రాకుంటే ఉద్యోగాలు పోతాయంటూ బెదిరింపులకు దిగుతున్నారు. ఇక సమ్మె సందర్భంగా మూసిన అంగన్‌వాడీ కేంద్రాలను దొడ్డిదారిన తెరిచేందుకు సిద్ధం అవుతున్నారు. ఏకంగా తాళాలు పగులగొట్టి వాటిని తెరస్తున్నారు. సంబంధిత అంగన్‌వాడీ సిబ్బంది లేకుండా తాళాలు పగులగొట్టడం నేరమని తెలిసినా కూడా అధికారులు దగ్గరుండి మరీ ఈ పనులు చేయిస్తున్నారు. అనంతపురం జిల్లాలో గుమ్మఘట్ట, తాడిపత్రి, నార్పల, అనంతపురం, బొమ్మనహాల్, రాయదుర్గం తదితర ప్రాంతాల్లో బీగాలను పగులగొట్టారు. శ్రీసత్యసాయి జిల్లా పరిధిలో రొద్దం, గాండ్లపెంట మండలాల్లో తాళాలు పగులగొట్టారు. సోమందేపల్లి మండలంలో అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టడంపై సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

తాడిపత్రిలో తాళం పగులగొడుతున్న అధికారులు

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-లేపాక్షి

మండల వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలను స్నేహ కేంద్రాలుగా తయారు చేయడానికి కార్యాచరణ ప్రణాళికలు పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశించారు. కలెక్టర శుక్రవారం మండలంలోని చోళసముద్రం, నాయినిపల్లి క్రాస్‌లో ఉన్న అంబేద్కర్ గురుకుల ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై నియోజకవర్గ ఎన్నికల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. డార్మెంటరీ, ప్రిన్సిపల్ రూములతో పాటు ల్యాబ్, తరగతి గదులను పరిశీలించా రు. రెవెన్యూ అధికారులు తయారు చేసిన మ్యాపులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఓటర్లకు పోలింగ్ కేంద్రాలు 2 కి.మీ. లోపే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల్లో గాలి, వెలుతురు సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. గురుకుల ఉన్నత పాఠశాలలో గ్రౌండ్, ఫస్ట్, సెకండ్ ఫ్లోర్లను పరిశీలించారు. ఆయన వెంట ఎస్పీ మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్, పెనుగొండ సబ్ కలెక్టర్ కార్తీక్, పుట్టపర్తి ఆర్డీవో భాగ్యరేఖ, సంబంధిత అధికారులు, తహశీల్దార్ బాబు, డిప్యూటీ తహశీల్దార్ కుమార్‌రెడ్డి, సర్వేయర్ కవిత ఉన్నారు.

సమస్యను పరిష్కరించకుండా బెదిరింపులా..?

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్

ప్రజాశక్తి- పుట్టపర్తి అర్బన్

అంగన్‌వాడీలు న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మె చేస్తుంటే ప్రభుత్వం అధికారుల చేత బెదిరింపులకు పాల్పడడం అత్యంత దుర్మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీలు చేస్తున్నది న్యాయమైన సమ్మె అన్నారు. అనేకమార్లు సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరినా వారి నుంచి ఎలాంటి స్పందనా లేకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో సమ్మెలోకి వెళ్లారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సమస్యను పరిష్కరించాల్సింది పోయి గత రెండు రోజులుగా పోలీసుల ద్వారా బెదిరింపులు, అధికారుల ద్వారా అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టే చర్యలను సిపిఎం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. అప్రజాస్వామిక చర్యలు ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ మండల అధికారులు అంగన్‌వాడీ సెంటర్ల తాళాలను దౌర్జన్యంగా పగులగొట్టి వాలంటీర్ల ద్వారా సెంటర్లు నిర్వహించేందుకు ప్రయత్నించారని తెలిపారు. సమ్మెను పరిష్కరించాల్సిన ప్రభుత్వం విచ్ఛిన్నం చేయడానికి సిద్ధపడటం అత్యంత అప్రజాస్వామికమని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అనేక రూపాల్లో నాలుగు నెలలుగా అంగన్‌వాడీ కార్మికులు ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం పునరాలోచించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, చర్చలు జరిపి సమ్మెను విరమింపజేయాలని కోరారు. అంగన్‌వాడీ కార్యాలయాలు తాళాలను పగులగొట్టే చర్యలను తక్షణం ఆపాలని డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రీ.. మాటనిలుపుకో..!

- ముక్తకంఠంతో నినదించిన ఆశాలు
- ముగిసిన 36 గంటల వంటా వార్పు దీక్షలు
- పెద్ద ఎత్తున హాజరైన ఆశా కార్యకర్తలు
- హామీలు అమలు చేయకుంటే పోరాటమే..!
- జిల్లా పరిధిలోని సమస్యలు పరిష్కరిస్తామని ఆర్డీవో హామీ

ఆశల నిరసన దీక్షల్లో మాట్లాడుతున్న రాంభూపాల్

నిరసన దీక్షలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

పాదయాత్ర సందర్భంగా ఆశా కార్యకర్తలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసి మాట నిలుపుకోవాలని ఆశా కార్యకర్తలు నినదించారు. ఎన్నికల హామీల అమలు, సమస్యల పరిష్కారం కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయం వద్ద చేపట్టిన 36 గంటల వంటా వార్పు నిరసన దీక్షలు శుక్రవారం ముగిశాయి. సిఐటియు ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు నిర్వహించిన దీక్షలకు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆశాలు పాల్గొని ప్రభుత్వానికి నిరసనను తెలియజేశారు. పోలీసుల అడ్డగింతలు, బెదిరింపులను సైతం ఎదర్కొని శిబిరం వద్దనే కూర్చొని నిరసన తెలిపారు. గురువారం రాత్రి తీవ్రమైన చలిలో సైతం ఆశాలు అక్కడే నిద్రించారు. శుక్రవారం దీక్షల ముగింపు సందర్భంగా పలువురు హాజరై మద్దతు తెలిపారు.సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, ఈఎస్.వెంకటేష్, శ్రామిక మహిళా సంఘం అధ్యక్షురాలు దిల్షాద్, జిల్లా ఆశా వర్కర్ల గౌరవాధ్యక్షుడు సాంబయ్య, ఆశ వర్కర్ల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీదేవి, సౌభాగ్యలు ముగింపు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు మాట్లాడుతూ ఆశా వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారాలని ఏళ్ల తరబడి ప్రభుత్వానికి విజ్ఞాపనలు చేస్తున్నారన్నారు. అయినా ప్రభుత్వం నుంచి చలనం లేదన్నారు. పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశాలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. ఎన్నికల హామీలను అమలు చేసి, సమస్యలను పరష్కరించకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని నిరసన తెలుపుతున్నా ప్రభుత్వంలో చలనం లేకపోవడం విచాకరం అన్నారు. ఆశాలది న్యాయమైన పోరాటం అన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే భవిష్యత్తులో కలెక్టరేట్ల ముట్టడి, చలో విజయవాడ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పుట్టపర్తి ఆర్డీవో భాగ్యరేఖకు అందించారు. ఈసమస్యల పరిష్కారం కోరుతూ ప్రభుత్వానికి నివేదిస్తామని ఆమె తెలియజేశారు. ఆశల ఆందోళనకు తెలుగుదేశం నాయకులు సామకోటి ఆదినారాయణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ నాయకులు మంజుల, రాధా, వరలక్ష్మి బుక్కపట్నం మంజుల, అనూషతో పాటు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న సిఐటియు, ఆశా యూనియన్ నాయకులు

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి : గుండుమల

ప్రజాశక్తి-మడకశిర

టిడిపి అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజలకు సంక్షేమ కార్యక్రమాల అందుతాయని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెం టీ' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రొళ్ల మండల పరిధిలోని ఎం.రాయపురం పంచాయతీలో తిప్పేస్వామి పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్, మినీ మ్యానిఫెస్టో అంశాలను వివరించారు. కార్యక్రమంలో టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి బిఎస్.గురుమూర్తి, మండల కన్వీనర్ ఎన్.దాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఈరన్న, నాయకులు మంజునాథ్, కృష్ణమూర్తి, సిద్ధగంగప్ప, ముడుపేగౌడ్, రామచంద్ర, రామకృష్ణ, శ్రీరామ్‌రెడ్డి, రమేష్, దాసేగౌడ్, నాగేంద్ర, మారెన్న, ఉగ్రేగౌడ, తిప్పేస్వామి పాల్గొన్నారు.

బత్తలపల్లి : అంగన్వాడీలకు ఇచ్చిన మాటను విస్మరించిన జగన్ వారిపై కక్ష సాధింపు దోరణితో వ్యవహరిస్తున్నారని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని రాఘవంపల్లి, వేల్పుమడుగు, పోట్లమర్రి గ్రామాల్లో నిర్వహించిన బాబు ష్యూరిటీ- భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి టిడిపి ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలోని పథకాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ రెడ్డి , రాఘవంపల్లి మందుల శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, ఎర్రయపల్ల శ్రీనివాసులు, మాజీ సర్పంచి నాగభూషణ, వేల్పుమడుగు నాగార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న గుండుమల తిప్పేస్వామి, నాయకులు

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

హిందూపురం : ప్రభుత్వం ప్రజల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ సమన్వయ కర్త, ఇన్‌చార్జి దీపిక అన్నారు. శుక్రవారం పురపాలక సంఘంలోని 2వ వార్డు చౌడేశ్వరి కాలనీ, వన్నమ్మ కాలనీలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా దీపిక ఇంటింటికి తిరిగి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్ జబివుల్లాతో పాటు పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని 19వ వార్డు సచివాలయం ఇందిరా నగర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ అధ్యక్షతన జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ దీపిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేసి, సంక్షేమ లబ్ధి బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఏ బ్లాక్ కన్వీనర్ సిపిసి సాదిక్, జెకెఎస్ కన్వీనర్ శివ శంకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరాంరెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న దీపిక వేణురెడ్డి



ఎమ్మెల్యే సిద్ధారెడ్డిని సన్మానించిన గ్రామస్తులు

రోడ్డు నిర్మాణపనులు ప్రారంభం

కదిరి అర్బన్ : పట్టణంలోని బంజారా హిల్స్ కాలనీలో రూ. 14 లక్షల ఎంపీ నిధులతో చేపడుతున్న సిమెంట్ కాంక్రీట్ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇదే స్థలంలో రాబోయే రోజుల్లో మంచి భవనాలను కూడా నిర్మాణాలను చేపట్టి బంజారాల అభివృద్ధికి తోడ్పడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం కమిటీ సభ్యులు మణికంఠ నాయక్, చలపతి నాయక్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, వైసీపీ నాయకులు ప్రణీత్ రెడ్డి పాల్గొన్నారు.

పరిగి : మండల పరిధిలోని బోరెడ్డిపల్లి గ్రామానికి రోడ్డు నిర్మాణ పనులను వైసిపి నాయకులు పైడేటి ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని 15 ఏళ్లుగా పరిగి చెందిన గ్రామస్తులు చేస్తున్న పోరాటానికి ఫలితం దక్కింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నికల ముందు గ్రామానికి రోడ్డు ఏర్పాటు చేస్తామన్న ఎమ్మెల్యే శంకరనారాయణ తన వాగ్దానాన్ని నిలుపుకున్నారని అన్నారు. రూ.35 లక్షల అంచనా వ్యయంతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శివశంకర్, చంద్రశేఖర్, సలీం పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా రాజారెడ్డి

రాజారెడ్డి

గోరంట్ల : కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా మండల పరిధిలోని కసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రాజారెడ్డిని పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. రాజారెడ్డి మాట్లాడుతూ తనను రెండోసారి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎంపిక చేసినందుకు పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి, రాయలసీమ జోనల్ ఇన్‌ఛార్జి జంగా గౌతమ్, పిసిసి ఉపాధ్యక్షులు కెటి.శ్రీధర్‌కు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

మాజీ ఎమ్మెల్యే సుధాకర్

మడకశిర : కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే సుధాకర్ తెలిపారు. 'ముంద డుగు' కార్యక్రమాన్ని శుక్రవారం పట్టణంలోని శివాలయం నుంచి ప్రారంభించారు. సుధాకర్ మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఉమ్మడి ఎపి ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. మరొక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పిస్తే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బాబు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఈశ్వరప్ప, నాగరాజు, రవీంద్రప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీయడానికే వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-మడకశిర

గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికే వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు పాపసానిపల్లి హెచ్‌ఎం జి.రామకృష్ణ తెలిపారు. మండల పరిధిలోని పాపసానిపల్లి జడ్పి ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన పాఠశాల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. ముఖ్య అతిథులుగా స్థానిక డీలర్ జగన్నాథరెడ్డి హాజరై మండల స్థాయికి ఎంపికైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, సురేష్, హరిప్రసాద్ వాణికుమారి, కైరున్‌బి, వెంకటేశులు, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్స్ విద్యా పరికరాలు

ప్రభుత్వం స్పందించే వరకు సమ్మె

ప్రభుత్వం స్పందించేవరకు సమ్మె కొనసాగిస్తామని అంగన్వాడీలు స్పష్టం చేశారు. తమ సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శుక్రవారానికి నాలుగోరోజుకు చేరింది. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా మండలాల్లో అంగన్వాడీలు, సిపిఎం, సిఐటియు నాయకులు ఆందోళనలు చేపట్టారు. నిరసన ర్యాలీలు నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు నల్లచీరలు ధరించి నిరసన ర్యాలీ చేపట్టారు. అంగన్వాడీల సమ్మెకు టిడిపి, జనసేన, కాంగ్రెస్ తదితర పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం దౌర్జన్యంగా అధికారులచేత అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగులకొట్టించడం అమానుషమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ధర్మవరంలో అంగన్వాడీల సమ్మెలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు ఓబులు

ప్రజాశక్తి - కొత్తచెరువు

అంగనవాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఓబులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్ విమర్శించారు. సిఐటియు ఆధ్వర్యంలో వర్కర్లు హెల్పర్లు మండలాదిమంది కొత్తచెరువు నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.వీరికి టిడిపి జనసేన సిపిఐ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఓబులు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను తక్షణం పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అంజి, నాగరాజు, ముత్యాలు , లచ్చుమయ్య, పవన్, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, ఎఐటియుసి అంజనేయులు, జనసేన అబ్దుల్లా, తిరుపతి, అంగనివాడ యూనియన్ నాయకులు షర్మిల ,ఉమాదేవి, రాధా ,ఉమాదేవి ,సరస్వతి ,సుధా, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : అంగన్వాడీలను మోసంచేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి గద్దెదిగాలని సిపిఎం రాష్ట్ర నాయకులు ఓబులు డిమాండ్ చేశారు. అంగన్వాడీలు తమ సమస్యలను పరిష్కారం కోరుతూ చేపట్టిన సమ్మెలో భాగంగా నాల్గవ రోజైన శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. వీరి ఆందోళనకు జనసేన పార్టీ రాష్ట్రప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఓబులు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, జిల్లా సహాయకార్యదర్శి జెవి. రమణ, సిపిఎం పట్టణ కార్యదర్శి నాగార్జున, సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ఆదినారాయణ, అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలను బలవంత తెరిచేందుకు అధికారులు శుక్రవారం కేంద్రాల తాళాలు పగులు కొట్టేందుకు ప్రయత్నిస్తుండగా సిఐటియు టిడిపి, ఆర్పిస్ .నాయకులు అంగన్వాడి కార్యకర్తలు అడ్డుకున్నారు. ఐకెపి ఎపిఎం రవణప్ప ,వీఆర్వో శ్రీలత,గ్రామ కార్యదర్శి రామలింగారెడ్డి, ఇతర అధికారులు శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాల తాళాలు పగుల కొట్టేందుకు ప్రయత్నిస్తున్న విషయాన్ని తెలుసుకున్న సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, టిడిపి నాయకులు పోగాకు షబ్బీర్, చికెన్ షాను తదితరులు అడ్డుకున్నారు. అధికారులు తీరుపై ఆగ్రహ వ్యక్తం చేశారు.దీంతో చివరకు అధికారులు వెనుతిరిగి వెళ్లిపోయారు.

వినూత్న నిరసన : అంగన్వాడీలు 4వ రోజు సమ్మెలో భాగంగా శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిలబడి వినూత్న నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, అమడగూరు టిడిపి తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు గాయత్రి, సిఐటియు మండల కార్యదర్శి శ్రీ రాములు, మండల అధ్యక్షులు కుల్లాయప్ప, సున్నంపల్లి వెంకటరమణ, మహిళా నాయకురాళ్లు ఆశీర్వాదమ్మ, మణిమాల, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

పరిగి : అంగన్వాడీ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ నెరవేర్చాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్పీ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం పరిగి మండల కేంద్రంలో అంగన్వాడీలు ర్యాలీ నిర్వహించి సచివాలయ కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఈ ఆందోళనకు పరిగి మండల టిడిపి నాయకులు, టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి సవితమ్మ మద్దతు తెలిపారు. అంగన్వాడీలు న్యాయమైన డిమాండ్ల కోసం రోడ్డుపై నిరసనలు తెలియజేస్తుంటే పలువురు వాలంటీర్లు అధికారులు అంగన్వాడీ భవనాల తాళాలు పగలగొట్టి సరుకులను తీసుకుపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు లింగారెడ్డి, ఫ్రీ కాట్ మిల్ వర్కర్స్ సదాశివరెడ్డి, టిడిపి నాయకులు సోమందేపల్లి వెంకటరత్నం, శ్రీనివాస్ రెడ్డి చంద్రశేఖర్, గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు : సమ్మెలో భాగంగా 4,వ రోజు అంగన్వాడీలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపి దీక్షా శిబిరం వద్ద సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు రామకృష్ణ, రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ అంజనప్ప, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని నాలుగు రోజులు గా జరుగుతున్న సమ్మెను భగ్నం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దౌర్జన్యకాండ పద్ధతులను నిరసిస్తూ శుక్రవారం అంగన్వాడి యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నల్ల చీరలు ధరించి వేమారెడ్డి సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, ఇందిరాగాంధీ సర్కిల్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అంగన్వాడీలు సమ్మెకు జనసేన పార్టీ మద్దతు ఇచ్చింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ఛార్జి భైరవ ప్రసాద్, సిఐటియు నాయకులు జిఎల్.నరసింహులు, జగన్మోహన్, బాబ్జాన్, ఫాజిల్, నారాయణ, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాబున్నీసా, నాయకురాల్లు లక్ష్మీదేవి, శారద, సుజాత, సువర్ణ, రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు : అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు వివిధ ప్రజా సంఘాలతో పాటు తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వివి.రమణ, శివన్న, సిఐటియు జిల్లా కౌన్సిల్ సభ్యులు ఒంటెద్దు వేమన్న, టిడిపి రెడ్డి శేఖర్ రెడ్డి, సోంపాల్యం నాగభూషణ, తోట సరోజమ్మ, దాము జనసేన అమర్ కార్తికేయ, కెవి రమణ లక్ష్మి ప్రసన్న, అంగన్వాడీలు భాగ్యమ్మ, రమణమ్మ, రమాదేవి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : అంగన్వాడీల సమ్మెను అణచివేయాలని చూస్తే పోరాటాలు ఉధృతం చేస్తామని అంగన్వాడీ కార్యకర్తలు హెచ్చరించారు. సచివాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారుల సహాయంతో అంగన్వాడి కేంద్రాలను తెరిపించి సమ్మెను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించకుండా ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తే తమ సత్తా చూపిస్తామని హెచ్చరించారు.

చిలమత్తూరు : తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు 4 వ రోజు సమ్మెలో బాగంగా నల్ల చీరలు ధరించి మండలంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఆవరణంలో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రవీణ్ కుమార్, వెంకటేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టిన వారిపై చర్లయు తీసుకోవాలని అంగన్వాడీలు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు నల్ల చీరలు ధరించి సి ఐ సి డి ఎస్ ఆఫీస్ దగ్గర నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నామాల నాగార్జున, సిఐటియు నాయకురాలు వాసంతి, కార్యదర్శి రజియా, రైతుసంఘంనాయకులు మారుతి, విద్యార్థి సంఘం నాయకులు సాకే హరి, లీడర్లు వసంత, రజిత, కృష్ణవేణి, సున్నిబేగం తదితరులు పాల్గొన్నారు.

తలుపుల : అంగన్వాడీల సమ్మె శుక్రవారానికి నాలుగవ రోజుకు చేరుకుంది. ప్రభుత్వ అధికారులు అంగన్వాడి కేంద్రాలు తాళాలు బద్దలు కొట్టి కేంద్రాలకు చొరబడడం ఎంతవరకు సమంజమని అంగన్వాడీలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ముదిగుబ్బ : మండలంలో అంగన్వాడీలు నాలుగవ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా నల్ల చీరలు ధరించి ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొడుతున్నారని పోలీసులకు, తహశీల్దార్కు సిఐటియు నాయకులు అంగన్వాడి కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమం సిఐటియు నాయకులు ఆటో పెద్దన్న, బండల వెంకటేశు, పోతలయ్య, చాంద్బాసా, బాబు లక్ష్మీనారాయణ, అంగన్వాడీలు రజియా, ఇందుమతి, అరుంధతి, సుశీల. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి నాలగవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు ప్రభుత్వం చర్చల పేరుతో తమను పిలిచి ప్రభుత్వ పెద్దలు చెవుల్లో పువ్వులు పెట్టారని విమర్శిస్తూ అంగన్వాడీలు చెవుల్లో పువ్వులు పెట్టుకుని భారీ ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వం మోసం చేసిందని...తమను ఆదుకోవాలని కోరుతు పట్టణంలో భిక్షాటన చేపట్టారు. అనంతరం చేపట్టిన దీక్షకు టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్పి శ్రీనివాసులు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, ఇతర ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతు అంగన్వాడీలు చేస్తున్న సమ్మెను జిల్లా అధికారులు అణచివేసే చర్యలను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఒకవైపు శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే మరొకవైపు అంగన్వాడీ కేంద్రాల తాళాలు బద్దలు కొట్టి వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ బాబా, అంగన్వాడి యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు శోభారాణి, ప్రధాన కార్యదర్శి లావణ్య, కోశాధికారి శిరీషాతో పాటు పెద్ద ఎత్తున అంగన్వాడీలు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : సమస్యల పరిష్కారం కోసం నాలుగు రోజులుగా అంగన్వాడీ సిబ్బంది కేంద్రాలకు తాళం వేసి సమ్మె బాట పట్టారు. దీంతో రొద్దంతో పాటు మండల పరిధిలోని చాలా గ్రామాల్లో సచివాలయ ఉద్యోగులు కేంద్రాల తాళాలు పగులగొట్టి తలుపులు తెరిచారు. ఎం.కొత్తపల్లి పంచాయతీలో 5 అంగన్వాడీ సెంటర్లు ఉదయం 9.30 గంటలైనా తెరవలేదు. కలిపి పంచాయితీలోని కలిపి, శేషపురం, అంగన్వాడీ సెంటర్లను తెరవడానికి వెళ్లిన సచివాలయ ఉద్యోగులను టిడిపి నాయకులు అడ్డుకొనే ప్రయత్నం చేసినా వారు కేంద్రాలను తెరిచారు. అడ్డుకున్న వారిలో నాయకులు గొర్రప్ప, ఈడిగ శ్రీనివాసులు, చంద్ర, రవి, నరసింహమూర్తి, తదితరులు ఉన్నారు.

అమరాపురం : సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేపట్టిన సమ్మె కొనసాగింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహశీల్దార్ రమేష్బాబు, హేమ మండల సమైక్య ఎపిఎం తిప్పేస్వామి, సిబ్బంది ఆధ్వర్యంలో 82 కేంద్రాలకు గానూ 46 సెంటర్ల తాళాలు పగులగొట్టి గ్రామైక్య సంఘం ప్రతినిధులకు అప్పగించారు. మిగిలిన కేంద్రాలను తహశీల్దార్ ఆధీనంలోకి తీసుకొని గ్రామ సంఘం ప్రతినిధులకు అప్పగిస్తామని అధికారులు తెలిపారు. తాళాలు పగులగొట్టిన వారిలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్, విలేజ్ రెవెన్యూ అధికారి కిష్టప్ప, పంచాయతీ కార్యదర్శి ఉషారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కమలమ్మ, క్లస్టర్ కోఆర్డినేటర్స్ సన్నప్ప, పోలీసు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మడకశిర : స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ చేపట్టిన నిరవధిక సమ్మెకు యుటిఎఫ్ నాయకులు మద్దతు తెలిపి దీక్షలో పాల్గొన్నారు. యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు భూతన్న, నరసింహప్ప, జోగప్ప మాట్లాడుతూ అంగన్వాడీల అపరిష్కృత సమస్యలను పరిష్కరించక పోగా, ప్రభుత్వం ఉక్కుపాదంతో సమ్మెను అణిచివేయడం హేయమైన చర్య అన్నారు. అంగన్వాడీ కేంద్రాలను పోలీస్, రెవెన్యూ, సచివాలయ, వాలంటరీ వ్యవస్థల ద్వారా బలవంతంగా తెరవడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు ఉషారాణి, శ్రీదేవి, పద్మ, ఈశ్వర్, రమణ, నంజప్ప, ఓబన్న, సూర్యప్రకాష్, మల్లికార్జున, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు

సోమందేపల్లి : మండల పరిధిలోని అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగులగొట్టి దౌర్జన్యంగా చొరబడిన వ్యక్తులను తక్షణం అరెస్టు చేసి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు కార్యదర్శి శ్రీదేవి అధ్యక్షతన తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ధర్నాకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మద్దతు తెలిపి మాట్లాడారు. దీక్షలో సిఐటియు మండల నాయకులు కొండా వెంకటేశులు, నజీర్, కల్లు గీత కార్మిక సంఘం మండల నాయకులు రామకృష్ణప్ప, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

గుడిబండ : అమరాపురం, గుడిబండ మండలాల అంగన్వాడీ కార్యకర్తలు స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు చేపట్టిన దీక్షలను భగ్నం చేసేందుకు ప్రభుత్వం, ఉన్నతాధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నా, అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగులగ్గొట్టి భయభ్రాంతాలకు గురి చేస్తున్నా బెదరకుండా సమ్మెను కొనసాగిస్తున్నారు. దీక్షలను భగ్నం చేసే ప్రయత్నాలకు, అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగులగొట్టి భయభ్రాంతులకు గురిచేసినా, జైల్లో పెట్టించినా భయపడే ప్రసక్తే లేదని, డిమాండ్లను పరిష్కరించేంత వరకూ నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్షురాలు నాగమణి, కార్యదర్శి మహదేవమ్మ తెలిపారు. వీరి సమ్మెకు మాజీ ఎమ్మెల్యేలు ఈరన్న, సుధాకర్ మద్దతు తెలిపారు. దీక్షలో నాయకులు సుధాకర్, వీరకేతరాయప్ప, హనుమంతరాయప్ప, జయరామప్ప, కెంచప్ప, తిమ్మేగౌడ్, సన్నీరప్ప, తిప్పేస్వామి, ఈశ్వరప్ప, శివన్న, ప్రకాష్, రఘు, నాగరాజు, వరదరాజు, నాగభూషణ, రంగనాథ్, అంగన్వాడీ యూనియన్ ప్రతినిధులు మహదేవమ్మ, నాగమణి, అనసూయ, లక్ష్మీదేవి, నాగవేణి, ద్రాక్షాయణి, సుజాత, నాగరత్నమ్మ, కల్పన, రుద్రమ్మ, శాంతమ్మ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద ఏర్పాటు శిబిరంలో అంగన్వా డీలు దీక్షలు చేపట్టారు. అనంతరం సెంటర్ల తాళాలు పగులగొట్టిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో సిడిపిఒ కార్యాలయం నుంచి ర్యాలీగా పోలీస్ స్టేషన్కు చేరుకుని ఎస్ఐ రాజేష్కి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో వ్య.కా.సం జిల్లా నాయకులు గంగాధర్, తిప్పన్న, నారాయణ, వెంకటరమణ, జై భీమ్ భారత్ పార్టీ నాయకులు నాగరాజ్, అంగన్వాడి వర్కర్స్ జయమ్మ, సావిత్రమ్మ, వరలక్ష్మి, అనిత, పార్వతమ్మ, మాబున్నీసా, తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల : స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన శిబిరంలో అంగన్వాడీలు దీక్షలో చేపట్టారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, బాబావలి ఆధ్వర్యంలో ర్యాలీగా పోలీస్ స్టేషన్ చేరుకుని నిరసన తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సమ్మెలో ఉండగా సచివాలయ సిబ్బంది సెంటర్ల తాళాలు పగులగొట్టి తెరవడంపై సిఐ సుబ్బరాయుడుకి ఫిర్యాదు చేయగా ఆయన వినతి పత్రం తీసుకోకుండా వెనక్కి పంపారు.

లేపాక్షి : అంగన్వాడీ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. సచివాలయ సిబ్బంది అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టడం న్యాయం కాదన్నారు. దీక్షలో నాయకురాళ్లు ధనమ్మ, రత్నమ్మ, సంపూర్ణమ్మ, రూప, భాగ్యమ్మ, రాజప్ప, తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో వాగ్వాదం

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి కేంద్రాలను తెరిపించారు. శుక్రవారం పుట్టపర్తి మండల వ్యాప్తంగా ఉన్న కేంద్రాలలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసులు, ఇతర ఉన్నతాధికారుల సమన్వయంతో మండల వ్యాప్తంగా ఉన్న అన్ని కేంద్రాలను తాళాలను పగలగొట్టించి, వారి వద్ద ఉన్న తాళాలను వేశారు. పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి, బత్తలపల్లి ,నిడిమామిడి, పంచాయతీ గ్రామాల్లో ఉదయం 9 గంటలకి గ్రామ సచివాలయ సిబ్బంది ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని కేంద్రాల వద్దకు బృందాలుగా వెళ్లి తాళాలను తొలగించారు. కేంద్రాలకు బాలింతలు, గర్భిణులు, చిన్నారులు రాకపోవడంతో తిరిగి తాళాలు వేసుకుని సిబ్బంది వెనుతిరిగారు. మండలంలో పలుచోట్ల తాళాలు తొలగిస్తున్న దృశ్యాలను పలువురు వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల్లో ఉంచారు.

బత్తలపల్లి అంగన్వాడీ భవనం తాళం పగులకొట్టిన దృశ్యం

కొత్తచెరువులో నిరసన ర్యాలీలో నాయకులు, అంగన్వాడీలు

మడకశిరలో అంగన్వాడీలకు యుటిఎఫ్ సంఘీభావం

పెనుకొండలో ఎస్ఐకు ఫిర్యాదు చేస్తున్న అంగన్వాడీలు

సోమందేపల్లిలో అంగన్వాడీల నిరసన

బత్తలపల్లిలో అంగన్వాడీల నిరసన ర్యాలీ

గోరంట్లలో సిఐతో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

పారదర్శకంగా ఫిర్యాదుల విచారణ : డిఆర్ఒ

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

ఓటర్ల జాబితా పై వచ్చిన ఫిర్యాదులను పారదర్శకంగా విచారణ చేపడుతున్నామని జిల్లా రెవిన్యూ అధికారి కొండయ్య తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనలు, సూచనలు పాటిస్తూ వచ్చిన క్లైమ్లను పరిష్కరిస్తున్నామన్నారు. గత ఏడాది డిసెంబర్ 9 నుంచి ఈ ఏడాది వరకు మొత్తం దరఖాస్తులు 90,081 రాగా ఇందులో 920 క్లైములు ఆమోదించగా 8608 తిరస్కరించినట్లు వివరించారు. మిగిలినవి త్వరగా పరిశీలన చేసి పరిష్కరిస్తామన్నారు. ఈనెల 9వ తేదీ లోపు వచ్చిన క్లైములు అభ్యంతరాలు ఫిర్యాదులను ఈనెల 26 తేదీలోపు విచారణ చేసి పరిష్కరిస్తామన్నారు. జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తామని చెప్పారు. అర్హత ఉన్న ఒక్క ఓటును కూడా తొలగించకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ మైముద్దీన్, టిడిపి మహమ్మద్ రఫీ, సామకోటి ఆదినారాయణ, జనసేన రాము, సిపిఎం పైపల్లి గంగాధర్, సిపిఐ గౌస్, బిజెపి హరికృష్ణ, బిఎస్పి సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఒ

'పది' విద్యార్థులకు మోడల్ పేపర్లు పంపిణీ

గాండ్లపెంట : స్థానిక స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల శుక్రవారం కదిరి రోటరీ ఆఫ్ క్లబ్ వారు ఆధ్వర్యంలో జాతీయ విద్య దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు మోడల్ ప్రశ్న పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమానికి హాజరైన రోటరీ గ్రూప్ ఆఫ్ ఫార్మషన్ రాష్ట్ర అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, డాక్టర్ సి.ఎస్ ఇస్మాయిల్ ఆజాద్ వారు మాట్లాడుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో తయారు చేసిన మోడల్ పేపర్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈసందర్భంగా 120 మంది విద్యార్థులకు మోడల్ పేపర్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి చెన్నూర్ తాహర్ వలి, వైవి సుబ్బారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు శారదాంబ, పామిడి ముంతాజ్ అలీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : యుటిఎఫ్

పుట్టపర్తి అర్బన్ : మున్సిపల్ పరిధిలోని ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు ఉపాధ్యాయులు స్థానిక కలెక్టరేట్ ముందు శుక్రారం సాయంత్రం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్ మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు నిర్వహించాలని, మెడికల్ రియంబర్స్మెంట్ తదతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో బోధనేతర సిబ్బందిని నియమించాలని, మున్సిపల్ పాఠశాలల భవనాలకు విద్యుత్ చార్జీలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకుంటే దశలవారీగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం డిఆర్ఒ కొండయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, కార్యదర్శులు శివశంకర్, నరేష్ కుమార్, లక్ష్మీనారాయణ, రామకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేంతవరకు ఆందోళన

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

తమ సమస్యలను పరిష్కరించేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని పోస్టల్ సిబ్బంది హెచ్చరించారు. సమ్మెలో భాగంగా శుక్రవారం స్థానిక హెడ్ పోస్టాఫీసు వద్ద బైటాయించారు. పనిభారం 8గంటలకు తగ్గించడంతోపాటు అదనపు సర్వీసు ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే నిరసనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ తపాల ఉద్యోగులు రామ్మోహన్రెడ్డి, శ్రీనివాసులు, సుబ్బాచారి, షఫీ, గుజ్జలవెంకటేశ్, అమర్నాథ్ రెడ్డి, రాజు, సోమశేఖర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం :తపాలా శాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలను తీవ్రతరం చేస్తామని తపాలాఉద్యోగులు హెచ్చరించారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తపాలా సిబ్బంది పట్టణంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రదాన తపాల కార్యలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అబ్దుల్ మునాఫ్, నరసింహులు, ప్రభాకర్, నాగరాజు, జనార్దన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యాబోధన అవసరం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

విద్యార్థులకు మరింత ఉత్తమ విద్యాబోధన చేయాలని డిఇఒ మీనాక్షిదేవి ఉపాధ్యాయులకు సూచించారు. ఈ మేరకు ఆమె పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న ప్రత్యేక తరగతుల నిర్వహణను తనిఖీ చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రత్యేక తరగతుల బోధన ఉత్తమంగా ఉండేటట్లు చూడాలన్నారు. ఉపాధ్యాయులు సేవా భావంతో బాధ్యతతో బోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శైలజ, హిందీ పండిట్ వేణుగోపాలచార్యులు, ఉపాధ్యాయులు ప్రసాద్, రామకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ నాగేంద్ర, క్రాఫ్ట్ టీచర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర గంజాయి రవాణా ముఠా అరెస్టు

ప్రజాశక్తి- చిలమత్తూరు

అంతరాష్ట్ర గంజాయి రవాణా ముఠా సభ్యులను అరెస్టు చేసి రూ. 80 లక్షలు విలువచేసే 492 కేజీల గంజాయి, ఒక కంటైనర్ లారీ, ఒక ఐచర్ లారీ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ మాదవ్ రెడ్డి తెలిపారు. కొడికొండ చెక్పోస్ట్ లో పట్టుబడిన గంజాయి విషయంపై శుక్రవారం చిలమత్తూరు పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ వైపు నుండి బెంగుళూరుకు వెళుతున్న కంటైనర్ వాహనం డ్రైవర్, వాహనంలోని ఉన్న మరోవ్యక్తి పోలీసులను చూసి వాహనాన్ని ఆపి పారిపోతుండగా చిలమత్తూరు ఎస్సై గంగాధర్ తన సిబ్బందితో కలసి డ్రైవర్ను పట్టుకొని వాహనాన్ని తనిఖీ చేశారన్నారు. వాహనంలోని రహస్య అరలో ఉన్న 246 492 కేజీల గంజాయిని సీజ్ చేసినట్లు చెప్పారు. నిందితులు బీహార్ రాష్ట్రం ఆర్వాల్ జిల్లా మాలీ మండలం బీగానూ గ్రామానికి చెందిన మృత్యుంజయ, ఉత్తరప్రదేశ్ కు చెందిన మొహమ్మద్గా గుర్తించినట్లు చెప్పారు. అలాగే కొద్ది దూరంలో ఈ ముఠాలో బాగస్వాములుగా ఉన్న మరో ఇద్దరు ఐచర్ వాహనాన్ని ఆపుకొని గంగోత్రి డాబా సమీపంలో ఉండగా వారిని అరెస్టు చేసినట్లు చెప్పారు. వారి వాహనాన్ని సీజ్ చేశామన్నారు. నిందితులు ఉత్తర ప్రదేశ్కు చెందిన గులాంజిలాని. మొహమ్మద్ మోసిన్గా గుర్తించామన్నారు. గంజాయిని పట్టుకోవడం ప్రతిభను కనబరిచిన డిఎస్పీ కంజక్షన్, సిఐ వేణుగోపాల్, ఎస్ఐలు గంగాధర్, గోపీ తదితరులను ఎస్పీ ఈసందర్భంగా ప్రశంసించారు.

భవనం పైనుంచి పడి కార్మికుడు మృతి

గోరంట్ల రూరల్ : మండల పరిధిలోని పాలసముద్రం వద్ద ఉన్న నాసిన్ అకాడమీలో భవన కార్మికుడిగా పని చేస్తున్న వ్యక్తి పనులు చేస్తూ భవనంపై నుంచి కింద పడి మృతి చెందినట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రం ముషీరాబాద్ జిల్లాకు చెందిన ఇమాదుల్ షేక్ కుమారుడు ఆలంగిర్ షేక్(26) 5 నెలల నుంచి నాసిన్ అకాడమీలో సివిల్ లేబర్ పనిచేస్తున్నాడు. విధుల్లో భాగంగా శుక్రవారం పని చేస్తుండగా ప్రమాదవశాత్తూ భవనంపై నుంచి కింద పడి మతి చెందాడు. తోటి కార్మికుడుఇ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

కర్నాటక మద్యం స్వాధీనం.. ఒకరి అరెస్టు

గోరంట్ల రూరల్ : కర్నాటక ప్రాంతం నుంచి అక్రమంగా మద్యం తరలిస్తున్నట్లు అందిన సమాచా రం మేరకు నిఘా ఉంచి మద్యం స్వాధీనం చేసుకొని ఒకరిని అరెస్ట్ చేసినట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు. మండల పరిధిలోని గుమ్మయ్యగారిపల్లి క్రాస్కు చెందిన కురుబ రాజకుమార్ కర్నాటక మద్యం తరలిస్తుండగా ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి మద్యం స్వాధీనం చేసుకుని అతడిని కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన త్యాగం మరవలేనిదని జిల్లా అదనపు ఎస్పీ ఎన్ విష్ణు పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి జెడ్. విజయకుమార్, ఏవో సుజాత, ఆర్ఐ రాజశేఖర్ రెడ్డి, ఆర్ఎస్ఐ వెంకటేశ్వరరావు, డిపిఒ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : పొట్టిశ్రీరాముల ప్రాణత్యాగంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించిందని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్థానిక కాలేజ్ సర్కిల్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల అనుచరులు డిష్‌రాజు, చిగిచెర్ల అరవిందరెడ్డి, దుస్సాక్రిష్ణ, బోడగలగిరిధర్, అశ్వర్థనారాయణ, నబీరసూల్, సరితాల తుంపర్తి పరమేశ్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

తలుపుల : స్థానిక మూడు రోడ్ల కూడలిలో పొట్టి శ్రీరాములు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకలు ఎద్దుల రాముడు, రంగనాయకులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసి పొట్టి శ్రీరాములు ఆశయాలను కొనసాగిద్దామని సత్యసాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలిపారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి పురస్కరించుకొని స్థానిక హై స్కూల్ నందు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణస్వామి, సయ్యద్ బాషా, సుధీర్, పుట్ల మోహన, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

మడకశిరలో పొట్టి శ్రీరాములు, పటేట్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు

ముదిగుబ్బ : పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగంతోనే ఆంధ్రరాష్ట్రం అవతరించిందని కొండగట్టుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సత్యనారాయణ పేర్కొన్నారు. పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మడకశిర : అమరజీవి పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లబాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. వారి సేవలు, త్యాగాలను గుర్తుచేస్తూ కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తనయు డు జయరాజు క్రిష్ణమూర్తి, వైస్ ఛైర్మన్ రామచంద్రారెడ్డి, కౌన్సిలర్లు అన్సర్‌ఖాన్, అంజన్‌కుమార్, శీన, సుధాకర్‌నాయక్, వైసిపి నాయకులు గోపి, అంజలి, నగేష్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

వైసిపి హయాంలోనే రాష్ట్రాభివృద్ధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-బుక్కపట్నం

వైసిపి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సిద్దరాంపురం గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, సర్పంచి వెంకట రమణయ్య, సచివాలయ కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, తహశీల్దార్ కరుణాకర్, మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, నాయకులు మల్లేష్, కేశప్ప, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోనేరు అభివృద్ధి పనుల పరిశీలన

కదిరి అర్బన్ : ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆవరణంలో ఉన్న కోనేరు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోనేరు అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ గోపాలకృష్ణ, కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు రొద్దం రవీంద్రారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ

అమరాపురం : అమరాపురంలోని మొత్తం 52 పోలింగ్ కేంద్రాలను సందర్శించి రూట్ మ్యాప్ తయారు చేయాలని తహశీల్దార్ రమేష్‌బాబు ఎస్ఐ వెంకటేషులు, పోలీస్ సిబ్బందిని ఓ ప్రకటనలో ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో బిఎల్ఓల పనితీరు, ఓటు నమోదు ప్రక్రియ, తదితర విషయాలపై దృష్టి సారించాలని సూచించారు.

గర్భిణులు, బాలికలకు వైద్యపరీక్షలు

రొద్దం : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం టాస్క్ ఫోర్స్ టీం డిపిఎంఒ కుళ్లాయప్ప నాయక్, డిపిఒ నాగరాజు, స్టాటిస్టికల్ అధికారి కళాధర్, డేటా మేనేజర్ సుబ్బారావు, డిపిహెచ్ఎన్ఒ వీరమ్మ సందర్శించారు. డిడిఒ సిఎస్.సోమశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక జడ్పి హైస్కూల్ లో బాలికలకు, గర్భిణులకు వివిధ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, ప్రవీణ్, పిహెచ్ఎన్ లక్ష్మీనరసమ్మ, సూపర్వైజర్లు పి.బేబీరాణి, గిరినాథరావు, ఆరోగ్య సహాయకుడు శ్రీనివాసులు, ఐశ్వర్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సాబ్జీ మృతి తీరని లోటు

ప్రజాశక్తి-కదిరి టౌన్

ఉమ్మడి గోదావరి జిల్లాల పీడీఫ్ టీచర్ ఎమ్మెల్సీ మృతి తీరనిలోటు యుటిఎఫ్ నాయకులు అన్నారు. షేక్ సాబ్జి కారు ప్రమాదంలో మృతిచెందడం బాధాకరమని యుటిఎఫ్ జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు చెన్నూరు తాహెర్ వలి, వైవి సుబ్బారెడ్డి అన్నారు. మృతుని కుటుంబానికి వారితో పాటు నాయకులు భార్గవ మధుసూదన్, మల్లికార్జున , సునీల్, బ్రహ్మేంద్ర , ఆజం భాష, మహబూబ్ బాషా , రవివర్ధన్ రెడ్డి , రమణ నాయక్, మనోహర్, ప్రసాద్, శివశంకర్, ఆనంద్, నజీర్ తదితరులు సానుభూతి ప్రకటించారు.

అనంతపురం కలెక్టరేట్ : పశ్చిమ గోదావరి జిల్లాలో అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న నిరవదిక సమ్మెకు మద్దతుగా హాజరై తిరుగు ప్రమాదంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పీడీఎఫ్ ఎమ్మెల్సీ సాబ్జీకి అంగన్‌వాడీలు, ఆశాలు సంతాపం తెలియజేశారు. అనంతపురం కలెక్టరేట్ వద్ద సమ్మె చేపట్టిన అంగన్‌వాడీలు, ఆశాలు, సాబ్జీ మృతి తెలియగానే సిఐటియు ఆధ్వర్యంలో సంతాపం తెలిపి మౌనం వహించారు.

హిందూపురం : పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు షేక్ సాబ్జి మృతికి స్థానిక యుటిఎఫ్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. అభ్యుదయ భావాలతో సమాజ అభివృద్ధికై ఆయన చూపిన బాటలో పోరాడటమే మనం ఆయనకిచ్చే నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు మారుతీ శ్రీనివాస్, నాయకులు బాబు, మహంతేష్, సీతాలక్ష్మి, చెన్నకేశవులు, రామకృష్ణ, క్షీరలింగేశ్వర, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన శంఖారావం పోస్టర్లు విడుదల

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

జనవరి 7న నిర్వహించే గిరిజనుల శంఖారావానికి సంబంధించిన పోస్టర్లను గిరిజన ప్రజా సమైక్య నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో సాయి ఆరామంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా జిపిఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మల్లికార్జున నాయక్ మాట్లాడుతూ గిరిజన సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాడుదామన్నారు. జనవరి 7న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ సలహాదారు నారాయణస్వామి నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, జిల్లా అధ్యక్షులు సాకే ఆనంద్, మహిళ అధ్యక్షురాలు శోభాబాయి తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల రిలేదీక్షలకు మద్దతు

ధర్మవరం టౌన్ : భూ హక్కుచట్టాన్ని వెంటనే రద్దుచేయాలంటూ ధర్మవరం బార్ అసోషియేషన్ అధ్యక్షులు సుబ్బారావు, ప్రధానకార్యదర్శి రాఘవేంద్ర ఆధ్వర్యంలో న్యాయవాదులు ధర్మవరం కోర్టు ఎదురుగా చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శుక్రవారానికి మూడవ రోజుకు చేరాయి. ఈ దీక్షలకు మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల అనుచరులు డిష్‌రాజు, తుంపర్తిపరమేశ్, గొట్లూరు చంద్ర, నబీరసూల్, రమణయ్య, గంధమనేని నారాయణస్వామి మద్దతు పలికారు.

ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

గాండ్లపెంట : మండల కేంద్రం సమీపంలో చిన్న మిట్ట వద్ద ఏర్పాటు చేయనున్న అయప్ప ఆలయ నిర్మాణ పనులను ఎమ్మెల్యే సిద్ధారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జగన్మోహన్, వైసీపీ మండల కన్వీనర్ రవీందర్ రెడ్డి, మాజీ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, అయ్యప్ప భక్తులు లక్ష్మీ నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

23న మండల మీట్

ఓబుళదేవరచెరువు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 23న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఎంపిడిఒ పూలరెడ్డప్ప తెలిపారు. ఎంపీపీ తుమ్మల పర్వీన్ షామీర్ అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కో ఆప్షన్ సభ్యులు, జెడ్పిటిసితో పాటు ఆయాశాఖల అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ

కదిరి అర్బన్ : ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ పాలక మండలి రూపొందించిన 2024 క్యాలెండర్‌ను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పివి. సిద్ధారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి ఛైర్మన్ జరిపిటి గోపాలకృష్ణ, ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి, పాలకమండలి సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామోత్సవం

కొత్తచెరువు : కొత్త చెరువులోని అయ్యప్ప స్వామి ఆలయంలో కన్య పూజ వేడుకలు ఘనంగా నిర్వహించారు, సాయంకాలం గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు టీ హోటల్ రాము, పెద్దన్న, అయ్యప్ప మాలాధారులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సంఘం భూమిని పరిరక్షించండి

హిందూపురం : పట్టణంలోని ఉన్న బ్రాహ్మణ సంఘ భూమిని పరిరక్షించాలని ఆ సంఘం నాయకులు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ విద్యాసాగర్ తదితరులు స్థానిక తహశీల్దార్ స్వర్ణలతను కోరారు. ఈ విషయంపై శుక్రవారం భూమికి సంబంధించిన అన్ని వివరాలతో వినతిని ఆమెకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

అలరించిన అంధుల గాన మాధుర్యం

బత్తలపల్లి : బత్తలపల్లిలోని శ్రీజ్యోతి హై స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో అంధులు తమ గాన మాధుర్యంతో అలరించారు. హైదరాబాద్ సోచ్ సంస్థ నుంచి వచ్చిన వీరు తమ గానంతో అలరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మిడతల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అంగవైకల్యం ఉన్న వీరిలో అపారమైన ప్రతిభ ఉందన్నారు. అంగవైకల్యంతో బాధపడుతున్న వారు ఏమాత్రం నిరాశపడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధర్మతేజ, నాగపెద్దిరాజు, కాటమయ్య, వెంకటపతి, శంకరయ్య, రమేష్, రాజశేఖర్, ధనలక్ష్మి, షహనా, షమీల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగ గర్భిణికి ఆర్థికసాయం

ధర్మవరం టౌన్ : పట్టణంలోని సత్యసాయి నగర్ కు చెందిన పేద వికలాంగ గర్భిణికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థికసాయం అందించింది. గర్భిణి ఆరోగ్య పరీక్షలకు సంస్థ అధ్యక్షులు తలారి మూర్తి, డైరెక్టర్లు కలిసి ఎల్సికే పురం అర్బన్ హెల్త్ సెంటర్లో మెడికల్ ఆఫీసర్ చంద్రిక ఆధ్వర్యంలో 3 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రిక, దాతలు రామాంజనేయులు, రంగా, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశి పోస్టర్లు విడుదల

మడకశిర రూరల్ : మండల పరిధిలోని నీలకంఠాపురం గ్రామంలో వెలసిన నీలకంఠేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి వైకుంఠ ఏకాదశి పోస్టర్లు విడుదల చేశారు. రఘువీరా మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీ శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

వైకుంఠ ఏకాదశి పోస్టర్లు విడుదల చేస్తున్న రఘువీరారెడ్డి, నాయకులు